# 10

# ఇమ్మానుయేలు దేశానికొక క్రొత్త పరిపాలకుడు

## (యెషయా 11; 12)

గతంలో చీకటి విషాదంతో కూడిన ప్రవచనం ఉన్న స్థానంలో ఈ రోజున నిరీక్షణతో కూడిన సందేశం దేవుని ప్రజలకివ్వబడింది. శేషము గురించిన వాగ్దానం చూచినట్లయితే, దేవుడు తన ప్రజలను మరువలేదు విడువడు యెడబాయడు అనుటకు సూచనగా ఉన్నది.

### ఆ నాయకుని ప్రత్యక్షత (11:1-9)

ఆ యొక్క అసాధారణమైన నాయకుని గురించి తరువాత వచనంలో వివరించబడిన వివరణ ప్రకారం త్రొక్కివేయబడి అణగారిన దేవుని ప్రజలకు ఎంతో నిరీక్షణాధారముగా ఉన్నది. ఈ వర్ణన ముఖ్యంగా మెస్సీయా ప్రవచనానికి ఎంతో సన్నిహితంగా ఉన్నది. ఆయన వ్యక్తిత్వం, మరియు ఆయన పరిపాలన గురించిన వివరణ చూచినట్లయితే యిక్కడ మానవులకు సంబంధించిన ఏ నాయకుడు కానరానే కానరాడు.

> యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును
> వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును
> యెహోవా ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ
> ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ
> తెలివిని యెహోవాయెడల భయభక్తులను పుట్టించు ఆత్మ అతనిమీద నిలుచును
> యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును.
> కంటి చూపునుబట్టి అతడు తీర్పుతీర్చడు
> తాను వినుదానినిబట్టి విమర్శచేయడు
> నీతినిబట్టి బీదలకు తీర్పుతీర్చును
> భూనివాసులలో దీనులైనవారికి యథార్థముగా విమర్శ చేయును
> తన వాగ్దండము చేత లోకమును కొట్టును
> తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును
>
> అతని నడుమునకు నీతియు అతని తుంట్లకు సత్యమును నడికట్టుగా ఉండును.

మొదటిగా, ప్రవక్త చెప్పినదేమంటే, "యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును" (1 వచనం). ఇక్కడ దావీదు తండ్రి యెష్షయి కాదుగాని దావీదే "ఆ చిగురు" అయియున్నాడని మనం ఎదురు చూచియుండవచ్చు. ఇక్కడ ఎత్తిచూపగల దావీదు వంశావళిలో ఉన్న మరో రాజును సూచించుట లేదుగాని, మరొక "దావీదును"[1] సూచిస్తుంది. "వేరులోనుండి అంకురము" ఎదుగును అనేది యెష్షయి వేరులోనుండి వచ్చు, మెస్సీయ్యను సూచిస్తుంది.

"యెహోవా ఆత్మ" (2 వచనం) అనే పదజాలం నాల్గు వచనాలలో కూడ యెషయా గ్రంథంలో కనిపిస్తుంది (11:2; 40:13; 61:1; 63:14). ఆత్మ అనే పదం ఎనిమిది వచనాల్లో ఆయా భాగాల్లో కనిపిస్తుంది.[2] "యేసు ప్రభువు యొక్క బాప్తిస్మ సమయంలో దిగివచ్చిన పరిశుద్ధాత్మకు సూచనగా ఉన్నది (మత్తయి 3:16; మార్కు 1:10; లూకా 3:22; యోహాను 1:32)."[3] ఇక తర్వాత వివరించి, వర్ణించబడిన విభాగంలో చెప్పబడిన వ్యక్తి సామాన్య మానవునికి మించిన మేధావితనం గలవాడై యుంటాడని సూచించబడింది.

చెప్పబడిన ఆయా గుణలక్షణాలలో ఈ వాగ్దాన పరిపాలకునికి మరో శ్రేష్ఠమైన లక్షణం సామర్థ్యమేమంటే, "జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ" అతడు కలిగియున్నాడు. ఇశ్రాయేలీయులకు మోషే యిలా ఆజ్ఞాపించినాడు, "జ్ఞానవివేకములు కలిగి, మీ మీ గోత్రములలో ప్రసిద్ధిచెందిన మనుష్యులను ఏర్పరచుకొనుడి; వారిని మీమీద నియమించె దనని" (ద్వితీయోపదేశకాండము 1:13). J. Alec Motyer గారు తన అభిప్రాయాన్ని యిలా వ్యక్తంచేస్తున్నాడు, "పదాలు కలసి ద్వంద్వంగా వాడబడటం వలన 'జ్ఞానం' అనే మాట సర్వసాధారణంగా కనిపిస్తుంది. కాని 'వివేచన' అనే మాట మాత్రం అసలు విషయాన్ని వ్యక్తం చేస్తుంది. అందుచేత ముందు పదం జ్ఞాన సంపదకును, రెండవ పదం అధికార పూర్వకంగా వెడలి ప్రవహిస్తున్న శక్తి సామర్థ్యం అని వెల్లడి అగుచున్నది."[4]

ఆ నాయకుని మరో లక్షణమేమనగా, "ఆలోచన బలమునకు ఆధారమగు ఆత్మ." ఇక్కడ ఆలోచన, బలం అను మాటలు యెషయా 36:5లో కనిపిస్తాయి, అష్షూరు సైన్యాధిపతి రబ్షాకేను హిజ్కియాను అనేక రీతులుగా కష్టపెట్టినాడు, దీనికి కారణమేమనగా, అతనికి ఈ నైపుణ్యతలన్ని లేవు. ఈ భాగాన్ని NIVలో ఈ మాటలు ఎలాంటి భావంతో వాడబడినవంటే, "వ్యూహాశక్తి మరియు సైనిక సంపత్తు" అని. అంటే దాని భావమేమనగా, ఏవిధంగా కార్యాచరణను వివేచించడం, మరియు దాన్ని కొనసాగించడానికి శక్తి సామర్థ్యాలు కలిగియుండడము అని.

తర్వాత గుణలక్షణమేమనగా, "జ్ఞాన ఆత్మ మరియు యెహోవాయందలి భయము." "జ్ఞానము" అంటే సత్యాన్ని సరిగా గ్రహించుట. ఇది దేవునితో సరైన సంబంధాన్ని కలిగియుండడం గురించి ప్రత్యేకంగా తెలియజేస్తుంది. "భయం" అనేది దేవునిపట్ల మనకు కలిగియుండవలసిన గౌరవ పూర్తి స్వభావం. అసలైన జ్ఞానమనేది ఎంతో గౌరవ ప్రథమైన జీవితానికి నిదర్శనం. సొలొమోను యిలా అన్నాడు, "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము" (సామెతలు 1:7ఎ).

యెషయా 11:3వ వచనం యిలా ఉంది, "యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును." Terry Briley గారి ఉద్దేశం ప్రకారం, "దేవునికి భయపడడం అని అంటే ఆయనయందు పూర్తినమ్మిక యుంచడంతో సమానం అని చెప్పవచ్చు" (పోల్చు కీర్తనలు 31:19; 33:18; 147:11), ఆయన యెదుట భయభక్తులతో నడవడం (పోల్చు ద్వితీయోపదేశకాండము 6:2; కీర్తనలు 34:11–14), మరియు ఆయనను ఆరాధించడం (పోల్చు 2 రాజులు 17:28; యెషయా 29:13)."[5]

వాగ్దానము చేయబడిన నాయకుని గురించిన వివరణ తరువాతి 4వ వచనంతో కొనసాగింది: "... నీతినిబట్టి బీదలకు తీర్పుతీర్చును ... భూనివాసులలో దీనులైనవారికి యథార్థముగా విమర్శ చేయును." "బీదలు" మరియు "మొత్తబడినవారు" కేవలం ఒక నీతి

మంతుని మీద ఆధారపడి ఉంటారు. ఎందుకనగా ఆయన తన నిర్ణయాల పట్ల న్యాయంగా వ్యవహరించేవాడు. మానవ జాతితో సభ్యంగా వ్యవహరించేవాడు ఆయనే. ఎవరైతే దుష్టత్వంతో వ్యవహరిస్తారో వారు తెలుసుకొనవలసిందేమంటే, "మనమందరము దేవుని న్యాయపీఠము యెదుట నిలుతుము" మరియు "మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమీయులకు 14:10, 12).

వాగ్దానం చేయబడిన వాని గుణలక్షణాల గురించి సంక్షిప్తంగా చెప్పడానికి యెషయా యిలా అంటున్నాడు, అతని నడుమునకు "నీతియు" అతని తుంట్లకు "సత్యమును" నడికట్టుగా ఉండును (5 వచనం). "నీతినియమమంటే" ఎలాంటి పరిస్థితుల్లోనైనా సరైనదాన్ని మంచిని చేయడమని. "నమ్మకత్వం" అంటే సత్యం మీద పూర్తిగా ఆధారపడడం. ఈ గుణ లక్షణాలన్ని మెస్సీయాలో సమ్మిళితమైయున్నాయి, అనగా ప్రతి పరిస్థితిలో వ్యక్తి యొక్క వ్యక్తిత్వం గౌరవాభిమానములుగల వ్యక్తిని సూచిస్తుంది.

తోడేలు గొఱ్ఱెపిల్లయొద్ద వాసముచేయును
చిఱుతపులి మేకపిల్లయొద్ద పండుకొనును
దూడయు కొదమసింహమును పెంచబడిన కోడెయు కూడుకొనగా
బాలుడు వాటిని తోలును.
ఆవులు ఎలుగులు కూడి మేయును
వాటి పిల్లలు ఒక్క చోటనే పండుకొనును
ఎద్దు మేయునట్లు సింహము గడ్డి మేయును
పాలుకుడుచుపిల్ల నాగుపాము పుట్టయొద్ద ఆట్లాడును
మిడినాగు పుట్టమీద పాలువిడిచిన పిల్ల తన చెయ్యి చాచును
నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హాని చేయదు నాశముచేయదు
సముద్రము జలముతో నిండియున్నట్టు
లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండి యుండును.

6వ వచనం నుండి 8వ వచనం వరకు పేర్కొనబడిన జంతువులకు ఈ లోకంలోయున్నట్లుగా పగవారిని బలిగొనే లేదా అవి వేరే జంతువులను బలిగొనే విధానమైన సంబంధాలు కల్గియున్నవిగా ఉన్నాయి. యెషయా యిక్కడ వాటిని వివరిస్తూ ఒక పాఠాన్ని మనకెందుకు వివరిస్తున్నాడంటే మెస్సీయా రాజ్యంలో సృష్టికి సృష్టికర్తకు మధ్య పరిపూర్ణ శాంతి సమాధానాలు విలసిల్లుతాయని అది శాంతి రాజ్యమని మనకు తెల్పడానికే.

ఇలాంటి శాంతిని గురించి వివరించడానికి గల కారణమేమంటే సముద్రము జలముతో నిండియున్నట్టు "లోకము యెహోవానుగూర్చిన జ్ఞానముతో నిండియుండును" (9 వచనం). ప్రభువును తెలుసుకోవడమంటే ఆయనతో వ్యక్తిగత సన్నిహిత సంబంధ బాంధవ్యాలతో జీవించడమనియే.

## పరిపాలకుడు మరియు శేషము (11:10-16)

ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలుచుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద జనములు
విచారణ చేయును
ఆయన విశ్రమస్థలము ప్రభావము గలదగును.
ఆ దినమున శేషించు తన ప్రజల శేషమును

అష్షూరులోనుండియు ఐగుప్తులోనుండియు
పత్రోసులోనుండియు కూషులోనుండియు
ఏలాములోనుండియు షీనారులోనుండియు
హమాతులోనుండియు సముద్రద్వీపములలోనుండియు
విడిపించి రప్పించుటకు యెహోవా రెండవమారు తన చెయ్యి చాచును
జనములను పిలుచుటకు ఆయన యొక ధ్వజము నిలువ బెట్టును
భ్రష్టులైపోయిన ఇశ్రాయేలీయులను పోగుచేయును
భూమియొక్క నాలుగు దిగంతములనుండి చెదరి పోయిన యూదా వారిని సమకూర్చును.
ఎఫ్రాయిమునకున్న మత్సరము పోవును
యూదా విరోధులు నిర్మూలమగుదురు
ఎఫ్రాయిము యూదాయందు మత్సరపడదు
యూదా ఎఫ్రాయిమును బాధింపదు
వారు ఫిలిష్తీయుల భుజముమీద ఎక్కుదురు
పడమటివైపుకు పరుగెత్తిపోవుదురు
ఏకీభవించి తూర్పువారిని దోచుకొందురు
ఎదోమును మోయాబును ఆశ్రయించుకొందురు
అమ్మోనీయులు వారికి లోబడుదురు
మరియు యెహోవా ఐగుప్త సముద్రముయొక్క అ ఖాతమును నిర్మూలము చేయును
వేడిమిగల తన ఊపిరిని ఊదును
యూఫ్రటీసు నది మీద తన చెయ్యి ఆడించును
ఏడు కాలువలుగా దాని చీలగొట్టును
పాదరక్షలు తడువకుండ మనుష్యులు దాటునట్లు దాని చేయును
కావున ఐగుప్తుదేశమునుండి ఇశ్రాయేలు వచ్చిన దినమున వారికి దారి కలిగినట్లు
అష్షూరునుండి వచ్చు ఆయన ప్రజల శేషమునకు రాజమార్గముండును.

ఒక "ధ్వజము" (10 వచనం) అనే దాన్ని ఒక ఉద్దేశ పూర్వకమైన గురుతు చిహ్నం లేక సూచన అని చెప్పవచ్చు. ఈ పరిపాలకుడు ప్రజలకు ఒక సూచనగా నిలుస్తాడు. "ఆయన విశ్రమ స్థలము" ప్రభావముగలదగును. "విశ్రాంతి" అనేది కేవలం ఇశ్రాయేలీయులకు మాత్రమే ఉంటుందని వాగ్దానం చేయబడలేదు అది అన్యజనులకు కూడ ఉండునని వాగ్దానం చేయబడిందని పౌలు వ్రాస్తున్నాడు (చూడు రోమీయులకు 15:9-12).

10వ వచనంలోని "ధ్వజముగా" మరియు 12 వచనంలోని "నిలువబెట్టును" అనే మాట లు హెబ్రీ భాషలోని ఒకే ఒక మాటనుండి వస్తున్నాయి - "భ్రష్టులై పోయిన ఇశ్రాయేలీయులను పోగుచేయునని" మరియు "చెదరి పోయిన యూదావారిని సమకూర్చు"నని దేవుడు వాగ్దానం చేశాడు. ఇశ్రాయేలీయులు క్రీ.పూ. 722లో చెరలోనికి వెళ్ళారు; క్రి.పూ. 587(6)లో యూదావారు చెరలోనికి వెళ్ళారు. అయినప్పటికి ఆయన శేషజనమును "భూమియొక్క నలుదిక్కులనుండి పోగుచేసుకుంటానని" ప్రభువు సెలవిస్తున్నాడు. ఈ జాతులనుండి వచ్చిన శేషజనము వారిలో వారు పోరాడరుగాని వారందరు ఏకమై వారి శత్రువును ఓడించడానికి సన్నద్ధులౌతారు (13, 14 వచనాలు). తర్వాత వెల్లడి అయినదేమంటే, భౌతిక సంబంధమైన పోరాటం కాదిది. అది ఆత్మ సంబంధమైన పోరాటము. ఈ యుద్ధాన్ని నడిపించే నాయకుడు ఎవరో కాదు ఆయన "యెష్షయి చిగురు." ఈ గొప్ప విజయం ఐగుప్తు బానిసత్వంనుండి

శేషజనమును విడిపించును (15, 16 వచనాలు).

మరలా యెషయా ఏమని తెలుపుచున్నాడంటే, “యెహోవా రెండవమారు తన చెయ్యి చాచును జనములను పిలుచుటకు ఆయన యొక ధ్వజము నిలువబెట్టును” (11 వచనం). జెరుబ్బాబెలు నాయకత్వం క్రింద చెరనుండి తిరిగివచ్చిన యూదులు దేవునిచే మొట్టమొదట విడుదలపొందిన దేవుని ప్రజలు (ఎజ్రా 1–3 చూడు) లేక 16 వచనంలో చెప్పిన రీతిగా ఐగుప్తు చెరనుండి విడిపింపబడినవారై ఉంటారు. “రెండవమారు” మెస్సీయా నొద్దకు వచ్చినవారు కూడా ఉన్నారు – ఇశ్రాయేలు ప్రజలు మాత్రమే కాదు, వారు అన్యదేశాలనుండి వచ్చినవారు. ఇది ఏ వాస్తవాన్ని వివరిస్తుందేంటే, తిరిగి వచ్చిన శేష జనము మరియు దేవుని వ్యతిరేకించి తిరుగుబాటు చేసినవారి నాశనము.

## ఇమ్మానుయేలుకు స్తుతిగీతం (12:1–6)

ఈ భాగంలోని యెషయా ప్రవచనం ప్రభువుకు స్తుతి గీతంగా ముగిస్తుంది, దీనినిండా ఆయనకు స్తుతి చెల్లించుటకు *కారణమైన* అనేక ఋజువులు వ్యక్తం చేయబడినాయి. ఈ గీతం 6వ అధ్యాయాన్ని మనకు గుర్తు చేస్తుంది అంటున్నాడు. Motyer గారు 6వ అధ్యాయంలోను 12వ అధ్యాయంలోను ఉన్న సంగీతాలు మిగతా భాగానికంతటికి ముంగుర్తుగా నిలుస్తున్నాయి. [6]

ఆ దినమున మీరీలాగందురు
– యెహోవా, నీవు నామీద కోపపడితివి
నీ కోపము చల్లారెను
నిన్ను స్తుతించుచున్నాను నీవు నన్ను ఆదరించి యున్నావు.
ఇదిగో నా రక్షణకు కారణభూతుడగు దేవుడు,
నేను భయపడక ఆయనను నమ్ముకొనుచున్నాను
యెహోవా యెహోవాయే నాకు బలము ఆయనే నా కీర్తనకాస్పదము
ఆయన నాకు రక్షణాధారమాయెను
కావున మీరు ఆనందపడి రక్షణాధారములైన
బావులలోనుండి నీళ్లు చేదుకొందురు
ఆ దినమున మీరీలాగందురు
– యెహోవాను స్తుతించుడి ఆయన నామమును ప్రకటించుడి
జనములలో ఆయన క్రియలను ప్రచురము చేయుడి
ఆయన నామము ఘనమైనదని జ్ఞాపకమునకు తెచ్చు కొనుడి
యెహోవాను గూర్చి కీర్తన పాడుడి
ఆయన తన మహాత్మ్యమును వెల్లడిపరచెను
భూమియందంతటను ఇది తెలియబడును.
సీయోను నివాసీ, ఉత్సాహధ్వని బిగ్గరగా చేయుము
నీ మధ్యనున్న ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవుడు ఘనుడై యున్నాడు.

“ఆ దినమున” (1 వచనం) అంటూ తరచుగా వాడబడుచున్న పదజాలం 2:20; 3:18; 4:1 మరియు 7:18 భాగాల్లో చెప్పబడినదానికి వ్యతిరేకంగా ఉంది; మరో సందర్భంలో చూస్తే, రాబోవు దినమెంతో భయంకరంగా ఉంటుంది అని ఉంది. కాని యిక్కడ 4:2; 10:20;

మరియు 11:10లో గమనించినట్లయితే ఆ దినమొక ఆనందభరితమైనది అని యున్నది. ఇక్కడ అందుకు కారణమేమంటే "నీ కోపము మళ్ళించబడినది, నీవు నన్ను ఆదరింతువు" నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను; ఈ మాటలన్ని ప్రభువునుండి క్షమాపణ మరియు "ఆదరణ" పొందినవాని యొక్క హృదయస్పందనవలన అతడన్న మాటలు.

ప్రవక్త మరలా యిలా అంటున్నాడు, "ఇదిగో దేవుడే నిరీక్షణ, దేవుడే నా బలము" (2 వచనం). దేవుడు మనకు రక్షణ, శక్తిని *యిచ్చేవాడు* మాత్రమే కాదు; అసలు ఆయనే మన రక్షణ మనకు శక్తియైయున్నాడు. ఇక్కడ "రక్షణ" "రక్షణ" అంటూ వాడబడిన పదం చూచినట్లయితే దాని వెనుక కొన్ని పర్యాయ పదములు కూడ వస్తున్నవి: "నమ్మిక," "భయపడనవసరంలేదు" "నాకు బలము ఆయనే నా కీర్తనకాస్పదము" అన్న పదాలొస్తాయి.

ఈ గుణలక్షణాలను ఆధారం చేసుకొని, ప్రవక్త యింకా యిలా అంటున్నాడు, "కావున మీరు ఆనందపడి రక్షణాధారములైన బావులలోనుండి నీళ్లు చేదుకొందురు" (3 వచనం). పాలస్తీనాలాంటి నీటి వత్తిడి, ఎండిన భూమిలో నివసించే ప్రజలకు నీరు అనేది రక్షణకే ఎంతో చక్కని సాదృశ్యంగా ఉంటుంది. యేసు కాలంనాటి యూదులకు ఈ వచనాన్ని ఆధారం చేసుకుని గొప్ప ఆచారపరమైన వేడుక జరుపుకునేవారు. పర్ణశాలల పండుగ సమయంలో వారు సిలోయము కోనేరుకు బారులు తీరి వెళ్ళి బంగారుకలశాన్ని నీటితో పూర్తిగా నింపేవారు. వారు తిరిగి దేవాలయానికి తిరుగుముఖం పెట్టినప్పుడు వారు ఈ వచనాలు వల్లిస్తూ వుండేవారు. అక్కడకు చేరిన తర్వాత, వారి రక్షణకు సూచనగా బలిపీఠమునొద్ద ఆ నీటిని కుమ్మరించేవారు.

4వ వచనం యిలా చెబుతుంది, "జనములలో ఆయన క్రియలను ప్రచురము చేయుడి." ఆ మాటలే కీర్తనలు 105ను పరిచయం చేస్తున్నాయి. ఈ అధ్యాయం, దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయుల పట్ల చేసిన అద్భుతకార్యాలను వివరిస్తుంది. ఈ రోజున సంఘం యొక్క మహత్కృష్టమైన బాధ్యత ప్రజలు దేవుని స్తుతించునట్లు చేయవలసియున్నది ఎందుకంటే దేవుడు గతంలో ఏమిచేశాడో ఏమి చేస్తూ ఉన్నాడో అందునుబట్టి, ఆయన్ను స్తుతించి "ఆయన నామము" హెచ్చింపబడును. ఆయన నామమొక్కటే "హెచ్చింపబడును."

5వ వచనంలో కూడ ఆయన స్తుతి కొనసాగుచునేయున్నది: "ఆయన తన మహోత్కృమును వెల్లడిపరచెను భూమియందంతటను ఇది తెలియబడును." "నిజమైన మిషనరీ యొక్క బోధన విషయమిదే," అనగా "యెహోవా యొక్క గొప్ప కార్యములను గూర్చి వివరించుటయే"[7] అంటున్నాడు Edward J. Young గారు.

6వ వచనంలో యిలా చెబుతుంది, "సీయోను నివాసీ, ఉత్సాహధ్వని బిగ్గరగా చేయుము నీ మధ్యనున్న ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుడు ఘనుడై యున్నాడు." ఇక్కడ రెండు విధాలుగా చూపబడిన రిఫెరెన్సెల్లో ఒకటి, "ఇశ్రాయేలీయుల పరిశుద్ధ దేవుడు" అనబడిన యెషయా ప్రవచనం ద్వారా ఇశ్రాయేలీయులు ఆ దేవుని తిరస్కరించారు అని వారిమీద నింద మోపుచున్నాడు (1:4; 5:24). దీనినే 10:20లో చూచినట్లయితే భావం వేరేవిధంగావుంది. అదేమనగా, శేషజనము ఆయన తమ రక్షకునిగా ఆయన యున్నందుకు ఆయనమీదనే ఆధారపడుచు ఆయనను స్తుతించుట గమనిస్తాము. మానవకోటి "పరిశుద్ధ" దేవునియందు పూర్తిగా నమ్మకం ఉంచాలి. అంటే అన్య జనుల విగ్రహాల మాదిరిగా మనమాయనను పోల్చి చూడలేము. ఆయన వ్యక్తిత్వం లేని శక్తి మాత్రంకాదు, ఆయన జీవిత వాస్తవాల పట్ల

పట్టింపులేనివాడు అసలేకాదు.

అందువల్ల, విమోచింపబడినవారు మెస్సీయాకు నాల్గు రీతులుగా ప్రత్యుత్తరమియ్యడం యెషయా ముందుగానే చూచాడు (1) వారి పాపములనుండి ప్రభువు వారికి రక్షణ ప్రసాదించినందుకు ఆయనకు కృతజ్ఞతాస్తులు చెల్లించడం, (2) ఆయనను నమ్మి హత్తుకొనుట, (3) ఆయనయందు ఆనందించుట, (4) ఆయన మహత్కార్యములను గూర్చి లోకానికి చాటుట.

---

సూచనలు

[1]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 121. [2]30:1; 32:13; 34:16; 42:1; 44:3; 48:16; 59:21; 63:11-12. [3]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 121. [4]Motyer, 122. [5]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 157. [6]Motyer, 127. [7]Edward J. Young, *The Book of Isaiah,* vol. 1, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 406.

---

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ మెస్సీయా యొక్క గురుతులు (చిహ్నాలు) ❖❖❖ (11:1–9)

తీర్పును గురించిన ప్రకటన చేయడానికి, నిరీక్షణను గూర్చి ప్రవచనం ఎత్తి చెప్పడానికి యెషయా గ్రంథం ఎంతో తటపటాయించినట్లు కనపడుతుంది. దేవుడు అష్షూరు వారిని ఉపయోగించుకొనడం మరియు నాశనం చేయడం గురించి ప్రవక్త వర్ణించిన తర్వాత అతడు మెస్సీయాను గురించి వివరిస్తు భవిష్యత్తులో త్వరగా రాబోవు కాలానికి ఆయన ఏర్పాటు చేసుకున్న ప్రజలకు గొప్ప నిరీక్షణను చూపుచున్నాడు.

యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును అంటున్నాడు. దావీదు సంతతినుండి మెస్సీయా రావలసియున్నది, ఆయన వచ్చిన రోజు ఒక గొప్ప రోజు ఆ రోజున ఎలాంటి విభేదాలుగాని యుద్ధంగాని ఉండనేవుండదు.

మెస్సీయాను గురించి ఎంతో మనోహరంగా వర్ణించబడినది. మెస్సీయా గురుతులేమైయుంటాయి?

*ఆయన నడిపింపు: ప్రభువు ఆత్మ ఆయనపైయుంటుంది.* ఆయన దేవుని ఆత్మ ద్వారా నడిపింపబడతాడు. తద్వారా "యెహోవా ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ తెలివిని యెహోవాయెడల భయభక్తులను పుట్టించు ఆత్మ అతనిమీద నిలుచును" (2 వచనం). దేవుని ఆత్మద్వారా నడిపించబడే ప్రతివారు ఆయన చిత్తం ద్వారా నడిపింపబడతాడు. ఈ విధమైన నడిపింపుతో యెహోవా యొక్క ప్రణాళికను మెస్సీయా నెరవేరుస్తారు.

*ఆయన వైఖరి: ప్రభువుకు భయపడడంలో సంతోషిస్తాడు.* ఎంతో సంతోష ఆనందాలతో చలించిపోతాడు. దేవుని సేవకు సమర్పించుకుంటాడు. ఆయనలో ఎలాంటి తిరుగుబాటు స్వభావం లేనేలేదు; దేవునితో ఏకమనస్సుగలవాడై యుంటాడు. దైవచిత్తానికి ఎలాంటి విరుద్ధమైన మనస్సు కలిగియుండడు.

*ఆయన తీర్పులు: ఆయన తీర్పులెల్లప్పుడు నీతినియమాలపై ఆధారపడివుంటుంది.* ఆయన తీర్మానాలు ఎల్లప్పుడు ఆత్మతో గ్రహించతగినవి, ఏది నిజమో ఏది వాస్తవమో దానిపై ఆధారపడియుంటాయి, సత్యమైనవి అభిమానించతగినవి. ఆయన చూచినదాన్ని బట్టికాని విన్నదాన్ని బట్టిగాని తీర్పుతీర్చడు. యెషయా వర్ణించిన రీతిగా "అతని నడుమునకు నీతియు అతని తుంట్లకు సత్యమును నడికట్టుగా ఉండును" (5 వచనం).

ఆయన యొక్క పరిపూర్ణమైన పరిశుద్ధమైన గుణలక్షణాలవలన ఆయన శాంతి సత్యములకు ఆధారమైన యుగాన్ని తీసుకువస్తాడు. మొత్తబడినవారు ఎంతో ఆదరాభిమానాలతో చూడబడతారు. శాంతి సత్యముతో పరిపాలన చేయుచుండగా దుష్టత్వం రూపుమాసిపోతుంది.

చోటు చేసుకోబోతున్న మార్పులు, ఎంత రమ్యంగా నాటకీయంగా మార్పులు చెంది యుంటాయో అన్న సంగతి తరువాత భాగంలో చూపించబడింది (6-9 వచనాలు). శాంతి సమాధానాలతో విలసిల్లుచున్న కొన్నిటిని గురించి ప్రవక్త యొక్క వర్ణన విశదమవుతుంది.

## ❖❖❖ సువార్త ద్వారా శాంతి స్థాపన ❖❖❖
## (11:6-11)

యెషయా 11:6-11 భాగాన్ని మరలా ఒకసారి చదవండి, మరియు దాని నెరవేర్పు గురించి ఆలోచించండి. సువార్త విస్తార పరిపాలనా దినాలను దర్శనరూపంగా చూచిన వాటిని యెషయా ఎంతో మనోహరంగా చిత్రీకరించాడు. అది వెడలుచుండగా అది పరలోకపు శాంతి సమాధానాలను తోడ్కొనివస్తుంది.

మనం చేస్తున్న పొరపాటేమంటే అలంకార ప్రాయమైన భాషను మాటకు మాట తీసుకోవడం వల్లనే. ఇక్కడ యెషయా ఈ విషయాలు ఆవిధంగా అర్థం చేసుకోబడవలెనన్న ఉద్దేశంతో వ్రాయలేదు కాని యెషయా సువార్త యుగంలో నిలిచియుండే శాంతి, సమాధానాల కాలాన్ని గురించి వర్ణించడానికి వైద్యరూపకమైన విధానమైన వివరణ అనుసరించాడు అంటే, మెస్సీయా పరిపాలనల పరిస్థితులు ఎంత నాటకీయంగా మారిపోతాయో అన్న విషయాన్ని మనం చూడాలని యెషయా ఉద్దేశం. ఈ విషయంలో ఎలాంటి మార్పులు చేర్పులు కనబడ్డాయో మనం చూడగలం. గతంలో పరస్పరం విరుద్ధంగా జీవించినవారు క్రైస్తవులై ఒకరితోనొకరు శాంతి సంతోషాలతో సభ్యతతో జీవించడానికి కోరుకుంటున్నారు. గతంలో పతనస్థాయిలోవున్న కుటుంబాలు గృహాలు ఈ రోజు ప్రేమ ఆప్యాయతలతో జీవిస్తున్నారు. నేరగాళ్ళు క్రీస్తుకు విధేయులై చివరకు సువార్త ప్రకటించు వారిగా ఘనతనొందుచున్నారు. ఇప్పుడు సువార్త యొక్క మంచి ప్రభావం ఎలాంటి తరాన్ని కొనివచ్చిందో ఆ ప్రమాదాలు ఎలా ఉన్నాయో చూడగల్గుచున్నాం. ఎలా అంటే ఒకరి పట్ల ఒకరు పట్టింపు బాధ్యత కలిగి జీవిస్తున్నారు, క్షమాబుద్ధితో నిరీక్షణానందంతో జీవిస్తున్నారు.

## ❖❖❖ దేవునియందు ఆనందించడం ❖❖❖
## (12:1-6)

శేష జనము విమోచన ఉద్ధరణకు సంబంధించిన ప్రవచనాన్ని మన్నన చేసుకుంటూ యెషయా ఎక్కడ లేని ఆనందోత్సాహాలతో కృతజ్ఞతా హృదయంతో చలించిపోతున్నాడు, ఈ పునరుద్ధరణతో కలిసివచ్చిన ఆశీర్వాదాల పరవడిలో యూదా ఆనంద భరితంగా ఉండడం అన్న చిత్రాన్ని యెషయా కళ్ళారా చూస్తున్నాడు.

వారు ఏ ఏ విషయాల్లో ఆనందభరితులవుతున్నారో, మరి నీ జీవితంలో దేవుడేం చేశాడో ఆలోచించుకో.

*"ఆయనే మన రక్షణ."* అష్షూరు వారు వచ్చిపడి సర్వనాశనం చేయబోవుచున్నప్పటికి, ఇంకా ఏదో దైవికమైన నిరీక్షణ ఒకటి నిలచియుంటున్నదేమంటే, వారిలో శేషము మాత్రము మిగిలియుంటుందని, దేవుడే విడుదల ప్రసాదిస్తాడు.

యూదా యిలా చెబుతుందని యెషయా వివరిస్తున్నాడు, "యెహోవా, నీవు నామీద కోప పడితివి నీ కోపము చల్లారెను నిన్ను స్తుతించుచున్నాను నీవు నన్ను ఆదరించియున్నావు. ఇదిగో నా రక్షణకు కారణభూతుడగు దేవుడు, నేను భయపడక ఆయనను నమ్ముకొనుచున్నాను" (1బి, 2ఎ వచనాలు). శ్రమల అనంతరం దేవుని విడిపింపు వేచియుంటుంది. పాత నిబంధన ప్రకారం "రక్షణ" అంటే ఏదో కేవలం పాపాలు క్షమించబడడమనేది కాదు గాని రాబోతున్న భయంకర విపత్తునుండి కాపాడబడడం. ఈ సందర్భములో మనం గ్రహించవలసిన విషయమేమంటే, చెర లేక బానిసత్వంనుండి విడుదలను సూచిస్తుంది.

యెషయా వలెనే, మనం కూడ దేవుడిచ్చు రక్షణయందు ఆనందించాలి. ఆయన మన రక్షణార్థమైన యేసును పంపినాడు. అందుకే క్రొత్త నిబంధన దేవుడు, యేసు మన రక్షకుడని సెలవిస్తుంది. (చూడు తీతు 2.)

*"ఆయన మన శక్తియైయున్నాడు."* "యెహోవా యెహోవాయే నాకు బలము ..." (2బి వచనం). దేవుడు వారి పట్ల చేసిన దాన్నిబట్టి ఆయన ప్రజలు ప్రతిరోజు వారికి కావలసిన దైవిక శక్తి సామర్థ్యాలను ఆయననుండే పొందుతారు. "కావున మీరు ఆనందపడి రక్షణాధారములైన బావులలోనుండి నీళ్లు చేదుకొందురు" (3 వచనం). దేవుడు మనలో జీవిస్తాడు మనతో జీవిస్తాడు, మనకు కావలసిన ఆత్మీయ జీవితాన్ని ప్రసాదిస్తాడు. మనలను నిత్యము బలపరచే ఆయన హస్తము మనకున్నది, ఆయన మన అవసరాలన్ని ఆయన తరగని నిధినుండి తప్పక దయచేస్తాడన్న పూర్తి నమ్మకంతో నిత్యం జీవించుదము (ఫిలిప్పీయులకు 4:19).

*"ఆయనే మన గీతం."* "యెహోవా యెహోవాయే నాకు బలము ఆయనే నా కీర్తనకాస్పదము" (2సి వచనం). దేవుడే గనుక మన రక్షణ మన బలమైనప్పుడు మనలో ఎప్పుడూ కృతజ్ఞతాగీతం నిలిచియుంటుంది (4 వచనం). దేవుని కార్యాలు మన కీర్తనకు ఆధారమైయున్నవి: "యెహోవానుగూర్చి కీర్తన పాడుడి, ఆయన తన మహాత్మ్యమును వెల్లడి పరచెను భూమియందంతటను ఇది తెలియబడును" (5 వచనం).

ఎవరైతే దేవుని రక్షణ ఆయన బలము కలిగియున్నారో వారు ఆయన కృపలను గూర్చి పాడుతారు – వారు కేవలం సమాజంలోనే కాదు వారు భూమియందంతట పాడుతారు. కృతజ్ఞతా భావంలేని హృదయంనుండివచ్చే అరకొర స్తుతి మాత్రం కాదు. వారంతా

"ఉత్సాహధ్వని బిగ్గరగా" చేయుదురు (6 వచనం) వారి మధ్య "ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుడు" ఉన్నాడన్న నిరీక్షణతో పాడుతారు మరియు ఆహా అదెంత మహోత్సవంతో కూడిన విషయం.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ యెష్షయి మొద్దునుండి చిగురు ❖❖❖
### (11:1–5)

11వ అధ్యాయం ఎంతో పరిచయమైన భాగంతో ఎంతో మనోహరంగా ప్రారంభించ బడింది: "యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును" (1 వచనం). యెష్షయి దావీదు యొక్క తండ్రి "చిగురు" అనబడినవాడు దావీదు సంతతినుండి రావలసిందే. ఇది క్రీస్తుకు సూచనగా ఉన్నది.

ఈ చిగురు గురించి వివరిస్తున్నాడు "యెహోవా ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ" (2 వచనం). ఆయన "యెహోవాయెడల భయభక్తులను" (3 వచనం). ఆయన నీతి తీర్పు తీర్చును (4 వచనం). ఆయన నీతి నమ్మకతలు అను వాటితో తన నడుము కట్టుకున్నాడని యెషయా వ్రాస్తున్నాడు (5 వచనం).

ఈ చిగురు మత్తయి 2వ అధ్యాయంలో పోలికలు కలిగియున్నవి. ఆ సందర్భంలో యోసేపు కథను కనుగొంటాం. అతడు యేసు మరియు యేసు తల్లియైన మరియతో ఐగుప్తుకు వెళ్ళతాడు. తర్వాత దూత ప్రత్యక్షమై యేసును వెదుకుతున్నవారు చచ్చారని యోసేపుకు తెలియజేశాడు. అతడు తిరిగి వచ్చిన తర్వాత నజరేతులో స్థిరపడినాడు. మత్తయి 2:23లో, "… 'ఆయన నజరేయుడనబడునని' ప్రవక్తలు చెప్పిన మాట నెరవేరునట్లు (ఈలాగు జరిగెను)" (మత్తయి 2:23).

ఎవరైనా పాత నిబంధనలో ఈ వచనాలనుండి ఆ వచనాలవరకు చదివినా ఈలాంటి మాటలు కనుగొనవచ్చు. మత్తయి యిలాంటి మాటలు ఏలా కనుగొన్నాడో ఎవరికీ అర్థం కాదు. యిది యెషయా 11వ అధ్యాయంలో "చిగురు" గురించి మర్మముగా చెప్పబడినట్లుంది అని కొందరంటారు. హెబ్రీ భాషలో చిగురు అనిగాని కొమ్మ అని (*netzer*) అనే ఒక పదం ఉన్నది. అది "నాజరీను" అనే పదానికి సమీపంగాయున్నది. బహుశా యిది మాటలలో ఒక క్రీడలాంటిది అయిండవచ్చు. ఎందుకంటె మెస్సీయా అనునతడు యెష్షయి మొద్దునుండి చిగురు అనడానికి ఒక దర్శనమైనది అంటూ యెషయా 11వ అధ్యాయంలోని దాన్ని స్పష్టంగా కనబరచడానికై ఈ పదజాలం వాడబడియున్నది.

### ❖❖❖ "శాంతియుతమైన రాజ్యం" ❖❖❖
### (11:6–9)

Edward Hicks గారి (క్రీ.శ. 1780–1849) అనేక చిత్ర లేఖనాలు గమనించినట్లైతే

దాంట్లో వేరువేరు జంతువులు కనబడతాయ్. ఈ జంతువులు సహజంగా కలసి మెలసి వుండేవి కావు. దగ్గరకొచ్చేవి కాదు యెషయా 11:6-9 భావం మనకేం కనబరుస్తుందంటే తోడేలు గొఱ్ఱెపిల్ల యొద్ద నివాసం చేయడం. చిరుతపులి మేకపిల్ల యొద్ద పండుకొనుట లాంటి చిత్రాలున్నాయి (6 వచనం). తర్వాత (7 వచనం)లో ఆవులు ఎలుగులు కూడి మేయుట, వాటి పిల్లలు ఒకే చోట పండుకొనుట, సింహాలు ఏ హాని చేయక, ఎరను పట్టుకొనక యుండుట చూస్తాం. మరియు పాలుకుడుచుపిల్ల నాగుపాము పుట్టయొద్ద ఆట్లాడుట (8 వచనం). ఇటు 9 వచనంలో ఎంతో సుందరంగా రమ్యంగా వివరించబడిన విషయాలు చూస్తాం: "నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హాని చేయదు నాశముచేయదు సముద్రము జలముతో నిండియున్నట్టు లోకము యెహోవానుగూర్చిన జ్ఞానముతో నిండియుండును."

కొంతమంది ఏ అభిప్రాయానికొస్తున్నారంటే యిలాంటి శాంతియుత వాతావరణం వాస్తవంగా జరుగలేదు అని. ఇలాంటి రాజ్యం ఈ భూమి మీద ఎన్నటికి స్థిరపడదు, నిలిచియుండదు అని నా అభిప్రాయం. బహుశ యెషయా సంఘాన్ని ఉద్దేశించి చెబుతున్నాడని యిక్కడ అర్థం అవుతుంది: శాంతికి రాజు రాజ్యమేలుతున్న ఈ రాజ్యము ఈ లోక సంబంధమైన రాజ్యం కానేరదు సుమా (చూడు యోహాను 18:36).